రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ గిరీషా పీఎస్
- అధికారులు సమన్వయంతో కృషి చేయాలి: ప్రభుత్వ విప్ శ్రీకాంత్‌రెడ్డి



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పక్కన ఎమ్మెల్యేలు, కలెక్టర్

రాయచోటి : జిల్లా కేంద్రం రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి అలసత్వం లేకుండా ప్రత్యేక ప్రణాళికలతో పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన రాయచోటి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన నియోజకవర్గం కంటే రాయచోటి నియోజకవర్గం చాలా బాగా అభివృద్ధి చెందుతోందని అందుకు స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చొరవ ఎంతో ఉందన్నారు. దీనికితోడు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరించి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.

■ హౌసింగ్ శాఖకు సంబంధించి సమీక్షిస్తూ.. ఈకేవైసీలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాయచోటి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పూర్తి కాని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటిసరఫరాకు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద ఉన్న బడ్జెట్‌ను ఉపయోగించుకొని వివిధ మండలాల్లో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఎస్‌డీపీ పథకానికి సంబంధించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు ఎక్క డా ఆగకూడదని కాంట్రాక్టర్‌కు సహకరించాలన్నారు.

■ పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చాలా పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపడుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ పనుల విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకూడదని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ క్వాలిటీ కంట్రోల్ విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

■ అనంతరం వ్యవసాయం, ఉద్యానవన, విద్యుత్ శాఖలపై సమీక్షించారు. ఎస్సీ కాలనీల్లో దెబ్బతిన్న లైన్లను అత్యంత ప్రాధాన్యతతో పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి సూచించారు.

■ రహదారులు, భవనాల శాఖ గురించి సమీక్షిస్తూ నియోజకవర్గంలో ప్రాణ సుండుపల్లె, కోనంపేట, మాధవరం, పందికుంట రహదారుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని.. దీనికి సంబంధించి అన్ని శాఖల వారు ముఖ్యంగా మునిసిపల్ శాఖ వారు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

■ మునిసిపల్ శాఖ గురించి సమీక్షిస్తూ ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మునిసిపల్ శాఖను ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థికంగా మిగులు ఉండేలా చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. 15వ ఆర్థిక సంఘం ఇస్తున్న బడ్జెట్, జనరల్‌బడ్జెట్, గడప గడపకు మన ప్రభుత్వం కింద ఉన్న బడ్జెట్లను వినియోగించుకొని నియోజకవర్గంలో అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

■ విద్యుత్ శాఖ పరిధిలో నాడు–నేడు కింద పూర్తి కాని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు.

■ రెవెన్యూ శాఖకు సంబంధించి ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో కొన్ని సంస్కరణలు చేపట్టామని ఈ సంస్కరణలు ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉండేలా చూడాలని సూచించారు.

■ పశుసంవర్ధక శాఖను సమీక్షిస్తూ నియోజకవర్గంలో జగనన్న పాలవెల్లువ కింద పాల సేకరణను పెంచాలని పశువుల మీద ఆధారపడి బతికే వారికి అండగా నిలవాలని ఆయన కోరారు. అలాగే త్వరితగతిన పశువుల బీమా అందేలాచూడాలని అధికారులను ఆదేశించారు.

■ ఐసీడీఎస్ శాఖను సమీక్షిస్తూ నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటులో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

■ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరాయచోటి నియోజకవర్గంలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన వద్దకు తీసుకురావాలని అధికారులకు సూచించారు.

క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లెలోని మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో మూలవిరాట్‌మూర్తిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

పాలకొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

వీరబల్లె (రాయచోటిటౌన్) : వీరబల్లె మండల పరిధిలోని సోమవరంలో నూతనంగా నిర్మించిన పాలకొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వీఆర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

లక్కిరెడ్డిపల్లి : బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ ఫయాజ్ ఉన్నీషా అన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ పాఠశాలలకు వెళ్లేటప్పుడు ఎవరైనా ర్యాగింగ్ చేసినా, అసభ్యకరంగా ప్రవర్తించినా వెంటనే పోలీసులకు, 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.కార్యక్రమంలో సీఐలు వరప్రసాద్, మల్లికార్జున రెడ్డి, హెచ్ఎంఎ జగన్‌మోహినీ దేవి పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో 22 మందికి ఉద్యోగాలు

రైల్వేకోడూరు : పట్టణంలోని సాయిడిగ్రీ కళాశాలలో శనివారం మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో ప్రముఖ ఎమ్ఎన్‌సీ కంపెనీలో ఉద్యోగాలకు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో 22 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు సంస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటప్రసాద్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పెంచలయ్య, డైరెక్టర్ శ్రీనివాసులు, ట్రైనింగ్ ఆఫీసర్ గురుసాయి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

మంత్రికి ఘనస్వాగతం


మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీలు

రాయచోటి: అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాగాని గోవర్ధన్ రెడ్డికి రాయచోటిలో స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా స్వాగతం లభించింది. శనివారం జిల్లా సమీక్షా సమావేశానికి హాజరయ్యేందుకు మంత్రి కాకాని జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పీఎస్, ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, కె శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, మేడా మల్లికార్జున రెడ్డి, ద్వారకానాథ రెడ్డి, జడ్పీ చైర్మన్లు అమరనాథరెడ్డి, శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్‌లు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

కష్టపడే వారికి వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం


సుజాతమ్మను అభినందిస్తున్న చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి

రాజంపేట టౌన్ : పార్టీకోసం కష్టపడి పనిచేసే వారికి వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం ఉంటుందని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాజంపేట పట్టణం సాయినగర్‌కు చెందిన ఎల్.సుజాతమ్మ పట్టణ వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆమె శనివారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపింది.ఈసందర్భంగా సుజాతమ్మను పోలా శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, జేసీఎస్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి వడ్డే రమణ, కౌన్సిలర్లు సనిశెట్టి నవీన్‌కుమార్, విష్ణువర్ధన్‌నాయక్, న్యామతుల్లా పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి


గాలివీడు సచివాలయంలో తనిఖీలు చేస్తున్న జేసీ

గాలివీడు : సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ సూచించారు. శనివారం మండలంలోని గాలివీడు –1,2, అరవీడు గ్రామ సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు అందించే అన్ని రకాల ప్రభుత్వ పథకాలు సక్రమంగా అర్హులకు అందేవిధంగా చూడాల్సిన బాధ్యత సచివాలయం ఉద్యోగులపై ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిట్ట పల్లె యదుభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

కొలువుదీరిన పీర్లు

చిన్నమండెం : ఉమ్మడి కడప జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన చిన్నమండెంలోని పీర్లమకాన్‌లో మొహర్రం వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా శనివారం పీర్లను పీర్లమకాన్‌లో కొలువుదీర్చారు. మతగురువుల ఆధ్వర్యంలో పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పీర్లను పలు రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు పాల్గొని పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు.

25న ఉద్యోగ మేళా

రైల్వేకోడూరు : పట్టణంలోని సాయిడిగ్రీ కళాశాలలో ఈ నెల 25న ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ పెంచలయ్య తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్‌లో ఉత్తీర్ణులైన యువత ఉద్యోగమేళాకు హాజరు కావచ్చన్నారు. సుమారు 16 కంపెనీలు ఉద్యోగమేళాలో పాల్గొంటున్నట్లు చెప్పారు.

పీహెచ్‌సీలో తనిఖీలు

రైల్వేకోడూరు : ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శెట్టిగుంట పీహెచ్‌సీని తనిఖీచేశారు. మందుల నిల్వ, నమూనా పరీక్షల గది పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెట్పీటీసీ రత్నమ్మ, మల్లు రెడ్డయ్య, రమణారెడ్డి, షఫీ , తదితరులు పాల్గొన్నారు.

భూదాత 'గుత్తా' పేరిట మెమోరియల్ పార్కు

- తీర్మానం చేసిన పురపాలకసంఘం
- రూ.20లక్షలతో 22సెంట్లలో నిర్మాణం
- కౌన్సిల్‌మీట్‌లో వెల్లడించిన చైర్మన్ పోలా


చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్‌మీట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా

రాజంపేట : రాజంపేట–రాయచోటి రహదారిలో రూ.కోట్లు విలువ చేసే భూములను ప్రభుత్వ విద్యా సంస్థలకు దానం చేసిన భూదాత గుత్తా పిచ్చమ్మ, గుత్తా వెంకటరామనాయుడు దంపతుల పేరిట మెమోరియల్ పార్కును నిర్మించాలని రాజంపేట పురపాలికసంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శనివారం పురపాలక కౌన్సిల్ పాలకవర్గం సమావేశం చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి అధ్యక్షతన జరుగగా, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పోలా శ్రీనువాసులరెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్ల సర్పంచ్‌గా చేసిన సేవలు, భూవితరణకు గుర్తుగాను వారి గౌరవార్థం పార్కుకు గుత్తా దంపతుల పేరు పెట్టదుతున్నామని చెప్పారు. ఈ మేరకు 12వ వార్డు కౌన్సిలర్ రెడ్డిమాసి రాధ తదితరులు కలిసి గుత్తా భూ దాతృత్వాన్ని గుర్తించాలని కోరుతూ వినతి పత్రం అందచేశారన్నారు. ఈ ప్రతిపాదనను కౌన్సిల్‌లో ప్రవేశపెట్టి ఆమోదించినట్లు తెలిపారు. రాజంపేట–రాయచోటి రోడ్డులో వత్తలూరుకు వెళ్లే దారి సమీపంలో సర్వేనెంబరు 544 (పార్టు)లో 0.22 సెంట్లలో పురపాలకసంఘం పార్కును రూ.20లక్షల వ్యయంతో ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. టెండర్ల ప్రక్రియను కూడా చేపట్టినట్లు చెప్పారు. అలాగే పట్టణంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల కేటాయింపు, పలు తీర్మానాలు చేశారు.

పోలా నిర్ణయం అభినందనీయం : ఎమ్మెల్యే మేడా

పురపాలకసంఘం నిర్మించబోయే పార్కుకు, భూదాత గుత్తా పిచ్చమ్మ, వెంకట్రామనాయుడు దంపతుల పేరు పెట్టాలను కోవడం, వారికిచ్చిన గౌరవమని, ఈ విషయంలో పోలా నిర్ణయం అభినందనీయమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. పురపాలక సంఘం అభివృద్ధికి రూ.100కోట్లలో భాగంగా ప్రస్తుతం రూ.26 కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేస్తున్నారన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ మర్రి రవి, కమిషనరు జనార్దన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న సురక్ష


టంగుటూరు : లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ మేడా విజయశేఖర్‌రెడ్డి


వీరబల్లె : ధృవపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి

సంబేపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమం పేదవారికి వరమని ఎంపీపీ నాగశ్రీలక్ష్మి అన్నారు. రౌతుకుంట, దుద్యాల గ్రామాల సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాలకు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మద్దిలేటి హాజరయ్యారు. లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనంద్‌రెడ్డి, బపిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డివెంకటరమణారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, రౌతుకుంట సర్పంచ్ బి.హసీన, మాజీ సర్పంచ్ బయన్న, తహసీల్దార్ మహేశ్వరీభాయ్, ఎంపిడీ నరసింహులు పాల్గొన్నారు.

గాలివీడులో

గాలివీడు : మండలంలోని గుండ్లచెరువు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి లబ్ధిదారులకు సరిఫికెట్లు అందించారు. సర్పంచ్ ఇందుకూరి ఉమా ప్రభాకర్ , గోపనపల్లె సర్పంచ్ చెన్నకేశవరెడ్డి,నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ బండి బసిరెడ్డి, ఎస్.రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొర్లకుంటలో తలముడిపి సర్పంచ్ జ్యోతమ్మ, వైఎస్సార్‌సీపీ నేత భానుమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

సిద్దవటంలో

సిద్దవటం : మండల పరిధిలోని మాధవరం–2 గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీఓ జవహర్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు లక్ష్మీదేవి మాట్లాడుతూ 2019లో గృహాలు మంజూరు అయిన వారు నిర్మాణం మొదలుపెట్టకుండా మళ్లీ ఇప్పుడు కొత్త గృహాలు కావాలని కోరుతున్నారన్నారు. ఒకసారి గృహాలు కుటుంబ సభ్యుల పేర్ల మీద మంజూరైతే మళ్లీ రావని, గృహాలు మంజూరైన వారు వెంటనే నిర్మించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీలు శివయ్య, లక్ష్మిరెడ్డి, ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ గాలి ఓబులయ్య, ఈఓపీఆర్‌డీ పులిరామ్‌సింగ్, ఇన్‌చార్జి హౌసింగ్ ఏఈ చెన్నయ్య, ఆర్ఐ అనూరాధ, సచివాలయ కన్వీనర్‌లు నాయూబ్‌రసూల్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో

నందలూరు(రాజంపేట) : మండలంలోని టంగుటూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని సకాలంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరు భువబోయిన పెంచలయ్య, తహసీల్దారు వైఎస్ సత్యానందం, ఎంపీడీఓ సౌభాగ్య, ఎంపీటీసీ పెంచలయ్య, మండల కో–ఆప్షన్ కలీం,మైనార్టీ నాయకులు ఎస్‌కేషావల్లీ, షేక్ కలాం, సయ్యద్ అల్లాబకాస్, బీసీ నాయకుడు మండ్ల ఆంజనేయులు, మంచా మురహరి, సెక్రటరీ అయ్యవారయ్య పాల్గొన్నారు.

వీరబల్లెలో..

వీరబల్లె (రాయచోటిటౌన్) : మండలంలోని వంగిమళ్లలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ సరస్వతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీరబల్లె మండల అధ్యక్షుడు రాజేంద్రనాథరెడ్డి హాజరై ప్రజలకు సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో మల్లీశ్వరి, మాజీ ఎంపీటీసీ జయచంద్రారెడ్డి, ఎంపీటీసీ నాగులయ్య, కటారి రెడ్డెయ్య రెడ్డి, మాజీ సర్పంచ్ అహమ్మద్ బాష, మాజీ జెడ్పీటీసీ అన్నమయ్య, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ వర్మ, కటవారరెడ్డెయ్యరెడ్డి, రాజంపేట సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కోవ్వూరు రెడ్డెయ్య నాయుడు పాల్గొన్నారు.

ప్రజలను కలిసే అవకాశం కల్పించారు


మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

చిట్వేలి : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరినీ కలిసే అవకాశం కల్పించారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం చిట్వేలి–1 సచివాలయం పరిధి సింగనమల వీధిలోని మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ చొడవరం ఉమా మహేశ్వర్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలందరినీ పలుకరిస్తూ, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మలిశెట్టి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, రమణారెడ్డి, ఎంపీపీ చంద్ర, లింగం లక్ష్మీకర్, కో–ఆప్షన్ అన్సార్ బాష, గులాంబాష, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ చెంగల్ రాయుడు, సుబ్బరాయుడు, గుండయ్య, సర్పంచ్‌లు బాలు, ఈశ్వరయ్య, హజరత్ రెడ్డి, నవీన్, నరసింహులు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించడమే జగనన్న లక్ష్యం

రైల్వేకోడూరు : అర్హులైన వారికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించడమే లక్ష్యంగా జగనన్న పాలన సాగుతోందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని శెట్టిగుంట సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కొరముట్ల హాజరై ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలు, మాయమాటలతో అధికారాన్ని కైవసం చేసుకునే చంద్రబాబు మాదిరిగా కాకుండా వలంటీర్ల ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం జగనన్నకే సాధ్యమైందన్నారు. అనంతరం ఎమ్మెల్యే దరఖాస్తు చేసుకున్న వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, జెట్పీటీసీ రత్నమ్మ, అంబటి మురళి, ఆదాం సాహెబ్, తహసీల్దారు రామ్మోహన్, ఈవోపీఆర్డీ నాగార్జున, ఎంపీటీసీ షఫీ, సర్పంచ్ రమణయ్య, రెడ్డయ్య, చాన్‌బాషా, పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి


పోలీసు అధికారులతో సమావేశమైన నందలూరు జడ్జి లత

రాజంపేట : సెప్టెంబరు 9న రాజంపేట, నందలూరులో జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని నందలూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.లత పిలుపునిచ్చారు. శనివారం రాజంపేట, నందలూరు కోర్టు పరిధిలో గల పోలీసు అధికారులతో క్రైమ్‌మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించాలన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి రోజూ ప్రీ లోక్‌అదాలత్ సిటింగ్స్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీపీ రెహనా రసూల్, రాజంపేట సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి.శివ శంకరయ్య, రాజంపేట రూరల్ సీఐ పుల్లయ్య, నందలూరు ఎస్ఐ అబ్దుల్‌జాకీర్, పెనగలూరు ఎస్ఐ హేమాద్రి, ఎస్ఈబీ ఎస్ఐ ఇస్మాయిల్(రాజంపేట), రాజంపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు, మన్నూరు ఎస్ఐ భక్తవత్సలం, చిట్వేలి ఎస్ఐ సుభాష్‌చంద్రబోష్, పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టండి

రాయచోటి అర్బన్ : ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రజాప్రతినిధులు, అధికారులు మరింత దృష్టి సారించాలని ఎంపీపీ పల్లపు రాజమ్మ సూచించారు. శనివారం ఎంపీపీ రాజమ్మ అధ్యక్షతన రాయచోటి రూరల్ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న దృష్ట్యా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లు గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఎంపీడీఓ మల్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో సాగుతున్న ఇళ్లనిర్మాణం పనులు మరింత వేగవంతంగా పూర్తిచేయాలంటూ హౌసింగ్ అధికారులకు సూచించారు. తహసీల్దార్ ప్రేమంతకుమార్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు ఓటర్లజాబితా సవరణ జరుగుతుందన్నారు. బీఎల్ఓలు ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో? లేదో? ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవా లన్నారు. అనంతరం పలు శాఖల అభివృద్ధిపై అధికారులు సమీక్ష జరిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ జయపాల్‌రెడ్డి, వ్యవసాయాధికారి దివాకర్‌బాబు, ఎంఈఓ బాలాజీ నాయక్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

చిన్నమండెం : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షా పథకం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ శ్రీరాములునాయక్, ఎంపీడీఓ రహీం అన్నారు. శనివారం మండల పరిధిలోని బోనమలలో భూహక్కు కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, ఎంపీటీసీ వెంకటప్పనాయుడు, సర్పంచులు లోకేశ్వర్‌రెడ్డి, అఫ్రోజ్, పంచాయతీ సెక్రటరీలు సుమిత్రమ్మ, సునంద పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

లక్కిరెడ్డిపల్లి : రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లి మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం రేషన్ డీలర్ల రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట డీలర్లు నిరసన తెలిపారు. డీలర్లు రెడ్డయ్య, భాస్కర్, నాగరాజు, భాస్కర్ రెడ్డి, ప్రసాద్, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, ఓబులేశు, ఆంజనేయులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటిటౌన్ : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి బార్ అసోషియేషన్ హాల్లో రాయచోటి బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ ఆవరణలో కానీ, చిత్తూరు రహదారిలోని రింగ్‌రోడ్డు వద్ద స్థల సేకరణ చేసి భవన నిర్మాణాలకు కావాల్సిన నిధులు కేటాయిస్తామని చెప్పారు. అలాగే న్యాయవాదులకు ప్రభుత్వ ధరల ప్రకారం ఇంటి స్థలాల ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, ఆర్‌డీవో రామస్వామి, తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఏపీపీ జగన్‌మోహన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల కళ్లలో కొత్త కాంతులు

రామాపురం : ప్రజలకు దృష్టి లోపం ఉండకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఇటీవల ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించిన విషయం తెలిసిందే.460 మందికిపైగా కంటి వ్యాధులు ఉన్న రోగులను పరీక్షించిన వైద్యులు అందులో 70 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. వీరిలో 35 మందిని అదే రోజు తిరుపతి శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు నిర్వహించి విజయవంతం అయినట్లు వైద్యనిపుణులు తెలిపారు. కంటి రోగులకు ఎటువంటి ఖర్చులు లేకుండా ఆపరేషన్లు, మందులు, భోజనం, రవాణా వసతులను ఉచితంగా కల్పించారు. మిగిలిన 35 మంది రోగులను కూడా ఈనెల 25న తిరుపతికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. పేదల కళ్లలో కొత్త కాంతులు నింపుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషిని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రశంసిస్తున్నారు.

మణిపూర్ ఘటన నేరస్తులను కఠినంగా శిక్షించాలి



రాయచోటి : బంగ్లా సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ శ్రేణులు, విద్యార్థులు



అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఐఏఎల్ న్యాయవాదులు

రాయచోటి అర్బన్ : మహిళలను రక్షించలేని వారు ఇక దేశాన్ని ఏం రక్షిస్తారంటూ సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య కేంద్రంలోని బీజేపీ పరిపాలనపై మండిపడ్డారు. మణిపూర్ సంఘటనను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, విద్యార్థినులు బంగ్లాసర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో మేతిన అల్లర్లు మొదలైతే 3 నెలల పాటు ప్రపంచానికి తెలియకుండా కేంద్రం దాచిందన్నారు. నిందితులను శిక్షించి శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు విశ్వనాథనాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మండెం సుధీర్, లంబాడసంఘం నేత శంకర్‌నాయక్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, మహిళా సమాఖ్య నాయకురాలు సుమిత్ర, ఏఐటీయూసీ నేత వెంకటేష్ పాల్గొన్నారు.

మణిపూర్‌లో గిరిజన మహిళలపై జరిగిన దాడి సంఘటనకు నిరసనగా శనివారం భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) ఉమ్మడి జిల్లా కమిటీ న్యాయవాదులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఐఏఎల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్, కార్యదర్శి మితాయిగిరి ఖాదర్‌బాషల నేతృత్వంలో న్యాయవాదులు స్థానిక అంబేద్కర్ ఫ్లెక్సీవద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు ధనుంజయకుమార్, రాజకుమార్‌రాజు, ఆనంద్‌కుమార్, క్రిష్ణయ్య, హుమయూన్‌బాష, రవిశంకర్, ఖీజర్‌అలీ, ఇలియాస్‌బాష, ఖుష్బుమా, వరలక్ష్మి, తేజ తదితరులు పాల్గొన్నారు.


ఓబులవారిపల్లె : సీపీఐ నాయకుల నిరసన

ఓబులవారిపల్లె : మణిపూర్‌లో మహిళలపై దాడి సంఘటనను ఖండిస్తూ హంతకులను శిక్షించాలని మండల పరిధిలోని కొర్లకుంటలో అంబేద్కర్ విగ్రహం దగ్గర మహిళా సమాఖ్య మండలి కార్యదర్శి పంపన నరసమ్మ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ ఓబులవారిపల్లె మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ, డీహెచ్‌పీఎస్ రైల్వేకోడూరు నియోజకవర్గ అధ్యక్షుడు మోడి శివయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో కొన్ని నెలలుగా జరుగుతున్న మైనార్టీలపై దాడులను, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించిన దుర్మార్గులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. రెండు తెగల మధ్య చిచ్చుపెట్టి బీజేపీ కపట నాటకం ఆడుతోందన్నారు. కార్యక్రమంలో రుక్మిణీ, సంధ్య, వాణి, రోహిత్, శివ, కళ్యాణి, సుబ్బమ్మ, మాధవరి, సామండి, వెంకటేష్, తులసమ్మ, సుబ్బారావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరులో..

పెనగలూరు : మణిపూర్ ఘటనకు సంబంధించి నిందితులపై చర్యలు చేపట్టాలని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ, బీకేఎంయూ, సమతాసైనిక్ దళ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, విజయ్ కుమార్, రేపూరి శంకరయ్య, చలపతి, సుబ్బరాయుడు, సురేష్ బాబు, రేపూరు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.